క్లుప్తంగా

షాపూర్‌లో 'మేరీ మాటి- మేరా దేశ్'



నందిపేట్: మండలంలోని షాపూర్ గ్రామంలో మంగళవారం బీజేపీ నాయకులు 'మేరీ మాటి, మేరా దేశ్ ' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ తిరిగి మట్టిని సేకరించారు. ఢిల్లీలో నిర్మిస్తున్న స్మృతి వనానికి మట్టిని సేకరించి పంపుతున్నామని రాష్ట్ర పార్టీ కౌన్సిల్ సభ్యురాలు భారతిరెడ్డి తెలిపారు. నాయకులు సాయిరెడ్డి, మారంపల్లి గంగాధర్, తారక్, సురేందర్, కృష్ణ, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు

బోధన్‌టౌన్(బోధన్): ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ, బోధన్‌లో ఎమ్మార్పీఎస్ నాయకులు చేపట్టిన రిలే నిరసన దీక్షలు మంగళవారం 4వ రోజు కొనసాగాయి. కేంద్రం ఇప్పటికైనా స్పందించి బిల్లును ప్రవేశపెట్టాలన్నారు. నాయకులు రమేష్, భూరె శంకర్, అబ్బయ్య, మోహన్, సంజీవ్, వినయ్, ఉదయ్‌కిరణ్, సాయిలు, మల్లికార్జున్, మహేష్ ఉన్నారు.

కార్యాలయం కేటాయించాలి

వర్ని: మండల కేంద్రంలో విద్యుత్ శాఖకు కార్యాలయం కేటాయించాలని మంగళవారం విద్యుత్ శాఖ ఉద్యోగులు సత్యనారాయణపురం గ్రామపంచాయతీ కార్యదర్శి సాయిలు కు వినతిపత్రాన్ని అందజేశారు. గతంలో ఉన్న కార్యాలయం రోడ్డు వెడల్పు పనుల్లో తొలగించడంతో కార్యాలయం లేక ఉద్యోగులతో పాటు, ప్రజలు అవస్థలు పడుతున్నారని, వెంటనే గ్రామపంచాయతీ వారు భవనాన్ని కేటాయించాలని కోరారు. సీనియర్ లైన్‌ఇన్‌స్పెక్టర్ శ్రీరామ్, లైన్‌మన్ రవి, గంగాధర్ ఉన్నారు.

టీడీపీ నాయకుల ధర్నా



వర్ని: మండలకేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద మంగళవారం తెలుగుదేశం పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయుడిని అరెస్టు చేయడంపై వారు నిరసన వ్యక్తం చేశారు. నాయకులు విఠల్, రమేష్, రెడ్డి వినోద్, భోగవల్లి వినోద్, రెడ్డిచాదరి, గణపతి, రాజారావు, భాస్కరరావు, వెంకటేష్, చందు, సత్యా, సాయిలు, బాబు ఉన్నారు.

మంత్రి ప్రశాంత్‌రెడ్డికి మద్దతుగా తీర్మానం

బాల్కొండ: మండలంలోని చిట్టాపూర్‌కు చెందిన మైనారిటీ సంఘాల సభ్యులు సోమవారం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి ప్రశాంత్‌రెడ్డికి మద్దతు తెలుపుతు ఏకగ్రీవ తీర్మానం చేశారు. తీర్మాణ కాపీని బీఆర్ఎస్ నాయకుడు గోవర్ధన్‌కు, ఉప సర్పంచ్ రాజేందర్‌కు అందజేశారు. వచ్చే ఎన్నికల్లో ప్రశాంత్‌రెడ్డిని గెలిపించుకుంటామన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



బాల్కొండ: బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాల పరిధిలో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా గత తొమ్మిదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. నాగంపేట్ గ్రామంలో యాంకర్ సావిత్రి ఇంటి వద్ద వారి దంపతులకు కరపత్రం అందజేసి, బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్‌నాయకులున్నారు.

కోటగిరి జీపీ తనిఖీ

రుద్రూర్: కోటగిరి గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని జిల్లా పరిషత్ సీఈవో గోవింద్ మంగళవారం తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీ రికార్డులు పరిశీలించారు. రికార్డులు సక్రమంగా నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. ఎంపీడీవో మనోహర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఎన్నికలలో పోటీలో ఉంటాం

ఖలీల్‌వాడి: నిజామాబాద్ అర్బన్, బోధన్ అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి ఎంఐఎం పోటీల్లో ఉండాలనే ఆలోచనతో ఉన్నట్లు ఎంఐఎం జిల్లా అధ్యక్షులు షకీల్‌పాషా అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్అండ్ బీ గెస్ట్ హౌస్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 25న మిలా ద్- ఉన్- నబీ సందర్భంగా హైదరాబాద్ నగరంలోని దారుస్సలాంలో ఎంఐఎం పార్టీకి సంబంధించిన సీనియర్ నాయకులతో అధినేత అసదుద్దీన్ ఓ వైసీ సమావేశం ఉంటుదన్నారు. సమావేశంలో అ ర్బన్ సెగ్మెంట్ నుంచి పార్టీ తరపున అభ్యర్థిని నిలపాలని కోరనున్నట్లు చెప్పారు. అధిష్టానం అభ్యర్థిత్వం ఎవరికి ఖరారు చేసినా కలిసికట్టుగా గెలిపించుకుంటామని అన్నారు. డిప్యూటీ మేయర్ ఇద్రిస్‌ఖాన్, మాజీ డిప్యూటీ మేయర్ ఫహీం, కార్పొరేటర్లు, ఎంఐఎం నేతలు పాల్గొన్నారు.

కొలువుదీరిన గణనాథులు



రుద్రూర్‌లో గణేష్ మండలి వద్ద అన్నదానం



బోధన్‌లో గణనాథునికి పూజలు చేస్తున్న భక్తులు



ముప్కాల్ మండలం రెంజర్లలో..



వేల్పూర్‌లో..



రుద్రూర్‌లో..



డొంకేశ్వర్‌లో కొలువుదీరిన (కర్ర) సత్య గణపతి..



విఘ్నేశ్వరుడికి వెండి కిరీటం సమర్పిస్తున్న భక్తులు


సాక్షినెట్‌వర్క్: అర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల పరిధిలో సోమవారం వినాయకచవితి వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అలాగే వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వాడవాడల్లోనూ వివిధ యువజన సంఘాలు, స్థానిక యువకుల ఆధ్వర్యంలో విభిన్న అకృతుల్లో మండపాలను ఏర్పాటు చేసి, గణనాథులను ప్రతిష్ఠించారు. డొంకేశ్వర్‌లో ప్రసిద్ధి చెందిన (కర్ర) సత్య గణపతి మంగళవారం కొలువుదీరింది. సర్వసమాజ్ కమిటీ సభ్యులు రామాలయం నుంచి ఈ విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకువచ్చి సత్య గంగవ్వ మండపంలో ప్రతిష్ఠించారు. గణేషుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి యజ్ఞం నిర్వహించారు. మండలానికి చెందిన గోక గంగారెడ్డి అనే భక్తుడు వెండితో తయారు చేయించిన కిరీటాన్ని సత్య గణపతికి సమర్పించారు. ఆర్మూర్‌లో బీఆర్ఎస్ నియెజకవర్గ ఇన్‌చార్జి రాజేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినీత పవన్ భారీ వినాయకుడికి పూజలు నిర్వహించారు. రుద్రూర్‌లోని చౌడేశ్వరిదేవి గణేష్ మండపం వద్ద మంగళవారం అన్నదానం ఏర్పాటు చేశారు. చందూర్‌లో శివాజీ యూత్ సభ్యులు నెమలి ఈకలతో గణేష్ విగ్రహాన్ని తయారుచేసి నెలకొల్పారు. సుమారు నెలరోజులు నుంచి విగ్రహాన్ని తయారు చేసినట్లు యూత్ సభ్యులు వెల్లడించారు. అలాగే మోర్తాడ్ లో లయన్స్ క్లబ్ చైర్మన్ మామిడాల మనోహర్, క్లబ్ సభ్యులు గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు.



మోర్తాడ్‌లో మట్టి వినాయకుని విగ్రహాలను పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు



ఆర్మూర్‌లో పూజలు చేస్తున్న ప్రజాప్రతినిధులు



చందూర్‌లో నెమలి ఈకలతో తయారు చేసిన వినాయకుడి విగ్రహం



కమ్మర్‌పల్లిలో కొలువుదీరిన భారీ వినాయకుడు



ఆర్మూర్‌లో వినాయకులను ఊరేగింపుగా తీసుకువస్తున్న యువకులు

మట్టి గణపతికి మంత్రి పూజలు



వేల్పూర్: రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి ప్రశాంత్‌రెడ్డి సోమవారం మండల కేంద్రంలోని ఆయన నివాసంలో మట్టి గణపతిని ఏర్పాటు చేసి, కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక చవితి పండుగ ప్రతి ఇంటా సుఖశాంతులు నింపాలని, గణనాథుని కృపాకటాక్షాలతో సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం మరింత ప్రగతి సాధించాలని ప్రార్థించారు. రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

అధికారంలోకి రాగానే 'గ్యారంటీ' అమలు చేస్తాం



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

బాల్కొండ: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కర్ణాటక తరహాలో ఇచ్చిన హామీలను గ్యారంటీగా అమలు చేస్తామని నిజామబాద్ లోక్‌సభ కాంగ్రెస్ పరిశీలకుడు, కర్ణాటక ఎమ్మెల్యే బీఎం నాగారాజు అన్నారు. మండలంలోని నాగాపూర్ గ్రామంలో సోమవారం ఆయన కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీ తుక్కుగూడలో ప్రకటించిన ఆరు గ్యారంటీ హామీలకార్డుపై ప్రచారం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కుటుంబ పాలన కొనసాగుతుందన్నారు. ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించి, తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలన్నారు. డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, నాయకులు ముత్యాల సునీల్‌రెడ్డి, అన్వేష్‌రెడ్డి, వెంకటేశ్, ముత్యంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల సంబురాలు



సంబురాలు జరుపుకుంటున్న బీజేపీ నాయకులు

ఆర్మూర్‌టౌన్: కేంద్ర ప్రభుత్వం నూతన పార్లమెంటు భవనంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సమావేశాల్లో 'మహిళ శక్తి వందన్ అభియాన్' పేరుతో మహిళ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టడంపై బీజేపీ నాయకులు ఆర్మూర్‌లో మంగళవారం సంబురాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా పట్టణంలో పార్టీ నాయకులు బాణాసంచా పేల్చి సంబురాలు నిర్వహించారు. నాయకులు ద్యాగ ఉదయ్ కుమార్, మారంపల్లి గంగాధర్, జెస్సు అనిల్ కుమార్, నూతుల శ్రీనివాస్‌రెడ్డి, పాలెపు రాజు, రోహిత్ రెడ్డి ఆలూర్ విజయభారతి పాల్గొన్నారు.

అబద్ధపు హామీలను నమ్మొద్దు

- బోధన్ ఎమ్మెల్యే షకీల్
- బోధన్‌లో బీడీ టేకేదారులు, దివ్యాంగులకు పింఛన్ పత్రాల పంపిణీ



బోధన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే షకీల్

బోధన్: ఎన్నికల ముందు వచ్చి అబద్ధపు హామీలను గుప్పించే కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మవద్దని బోధన్ ఎమ్మెల్యే షకీల్ అన్నారు. పట్టణంలోని ఏఆర్ గార్డెన్‌లో మంగళవారం నియోజకవర్గ పరిధిలోని పలువురు దివ్యాంగులకు, బీడీ టేకేదారులకు నూతన పింఛన్ పత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం తన క్యాంప్ కార్యాలయంలో మైనారిటీలకు రూ. లక్ష ఆర్థిక సహాయం చెక్కులను అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో 2లక్షల జనాభా, ఉంటే ఇందులో 45వేల మందికి వివిధ పింఛన్లు అందిస్తున్నామని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకురావాలన్నారు. జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ రజితయాదవ్, ఏఎంసీ చైర్మన్ వీఆర్‌దేశాయ్, డీసీసీబీ డైరెక్టర్ గిర్దావర్ గంగారెడ్డి, ఎంపీపీలు బుద్దెసావిత్రి రాజేశ్వర్, శ్రీనివాస్, నాయకులు రవీంద్రయాద్, సంజీకుమార్, నరేంద్రబాబు పాల్గొన్నారు.

టేకేదారులందరికీ పెన్షన్ ఇవ్వాలి..

నవీపేట: మండలంలోని వివిధ గ్రామాల్లోని బీడీ టేకేదారులు అందరికీ ఆసరా పెన్షన్ ఇవ్వాలని బీడీ కమీషన్‌దారుల సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు మంగళవారం ఎమ్మెల్యే షకీల్‌కు వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సాంకేతిక లోపంతో మంజూరు లిస్ట్‌లో కొందరి పేర్లు రాలేదని, కొద్ది రోజుల్లోనే మిగతా అందరికి పింఛన్ వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నాయకులు ముల్క శివరామ్, ప్రభుదాస్, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

చర్యలు తీసుకోవాలి



ఆర్మూర్: నకిలీ విత్తన కంపెనీలపై పీడీ చట్టాన్ని ప్రయోగించి, చర్యలు తీసుకోవాలని, నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50వేలు నష్ట పరిహారం ఇవ్వాలని అఖిలభారత రైతుకూలీ సంఘం ఆర్మూర్ ఏరియా అధ్యక్ష, కార్యదర్శులు దేవరాం, ఆకుల గంగారాం డిమాండ్ చేశారు. మండలంలోని మచ్చర్లలో నకిలీ విత్తనాలతో పంట నష్టపోయిన రైతుల పొలాలను మంగళవారం వారు పరిశీలించారు. అనంతరం ఆర్మూర్‌లో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అవినీతికి పాల్పడుతున్న వ్యవసాయాధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు రాజన్న, శేఖర్, రవి, రాజు ఉన్నారు.

ఆలయంలో వేలంపాట

ఎడపల్లి(బోధన్): మండలంలోని జానకంపేట లక్ష్మి నర్సింహస్వామి ఆలయంలో అక్టోబర్ 14న శనివారం ఒక్క రోజు పలు దుకాణాల ఏర్పాటుకు మంగళవారం వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటలో పూజసామాగ్రి నవధాన్యాలు విక్రయించుట కు రూ.28వేలకు జానకంపేటకు చెందిన ప్రవీణ్ ద క్కించుకున్నారు. లడ్డు, పులిహోర ప్రసాదాల విక్ర యానికి నిజామాబాద్‌కు చెందిన సురేష్ రూ.21వేలకు, సైకిల్ స్టాండ్‌ను రూ.4వేలకు జానకంపేటకు చెందిన ప్రశాంత్ దక్కించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి వేణు తదితరులు ఉన్నారు.



అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి





ఆర్మూర్‌లో సమ్మెకు మద్దతు తెలుపుతున్న వివిధ పార్టీల నాయకులు.. బోధన్ పట్టణంలో..

ఆర్మూర్‌టౌన్/రుద్రూర్/వర్ని/బాల్కొండ/కమ్మర్‌పల్లి/డొంకేశ్వర్/బోధన్: తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు డిమాండ్ చేశారు. ఈమేరకు పలు మండలాల్లో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వారు చేపట్టిన సమ్మె మంగళవారం 9వ రోజు కొనసాగింది. ఆర్మూర్‌లో ఐఎఫ్‌టీయూ, పీడీఎస్‌యూ నాయకులు సమ్మెకు సంఘీభావం తెలిపారు. రుద్రూర్‌లో జెడ్పీ సీఈవో గోవింద్‌కు అంగన్‌వాడీలు వినతిపత్రం అందజేశారు. కమ్మర్‌పల్లిలో తమపై సీఎం కేసీఆర్ దయచూపేలా చూడాలని వినాయకుడికి అంగన్‌వాడీలు వినతిపత్రం అందజేశారు. సమ్మె శిబిరం వద్ద వినాయకుడిని ప్రతిష్ఠి పూజలు చేశారు. డొంకేశ్వర్‌లో అంగన్‌వాడీలు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. బోధన్‌లో అంగన్‌వాడీలో ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు శంకర్ గౌడ్ తెలిపారు. యూనియన్ నాయకులు యేశాల గంగాధర్, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



డొంకేశ్వర్‌లో కళ్లకు గంతలు కట్టుకుని నిరసన



కమ్మర్‌పల్లిలో వినాయకుడికి వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం



రుద్రూర్: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని జమ్మూకాశ్మీర్ కాంగ్రెస్ అధ్యక్షుడు వికార్ రసూల్ ధీమా వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన 'ఇంటింటికీ కాంగ్రెస్' కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఆయనకు కాంగ్రెస్ నేతలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఓటర్లను కలిసి, కాంగ్రెస్ పథకాలను, ఆరు గ్యారెంటీ హామీలు వివరించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. నాయకులు ఇందూర్ చంద్రశేఖర్, శ్రీనివాస్ రావ్, శంకర్, రాజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు ఘన్పూర్ కు స్పీకర్ రాక

వర్ని: చందూర్ మండలంలోని ఘన్పూర్ గ్రామంలో నేడు స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి పర్యటించనున్నట్లు ఎంపీడీవో లీలావతి ఒక ప్రకటనలో వెల్లడించారు. పలు అభివృద్ధి పనులకు ఆయన భూమిపూజ చేయనున్నట్లు ఆమె వెల్లడించారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

వేల్పూర్: మండలంలోని మోతె గ్రామంలో వివిధ పార్టీల కార్యకర్తలు మంగళవారం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు ముత్యాల సునీల్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఆయన కాంగ్రెస్ కండువాలు కప్పి చేర్చుకున్నారు.



కాంగ్రెస్‌లో చేరుతున్న యువకులు

హైమాస్ట్ లైట్స్ ప్రారంభం



మాక్లూర్: మండలంలోని ముల్లంగి(బి) గ్రామంలో మంగళవారం రాత్రి జెడ్పీచైర్మన్ విఠల్‌రావు హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. బీఆర్ఎస్ నాయకులు శ్యామ్‌రావు, అమృత్, మనోహర్‌రావు, జీవన్‌రావు, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు నవీన్, గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

నందిపేట్: మండల కేంద్రంలోని రాంనగర్‌లో హైమాస్ట్ లైట్స్‌ను మండల ప్రజాప్రతినిధులు సోమవారం ప్రారంభించారు. ఉప సర్పంచ్ భరత్, ఎంపీటీసీ రాజు, వార్డ్ మెంబర్లు మన్నూర్ భూమేష్, ఎర్రం చామకూరముత్యం, తిరుపతి పాల్గొన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 – చాంగురే బంగారు రాజా (తెలుగు) - 10.10, 7.10 రామన్న యూత్ 1.00 ఖుషి 3.45, బిచ్చగాడు 10.00
స్క్రీన్-2 – మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి -10.00, 1.10, 4.20, 7.30, 10.40
స్క్రీన్-3 – మార్క్ ఆంటోని : 10.10, 1.20, 7.05, 10.15
స్క్రీన్-4 – జవాన్(తెలుగు)- 11.00, 2.35, జవాన్(హిందీ)- 6.10, 9.45

సంక్షిప్తం

నాయక్‌పోడు భవన నిర్మాణానికి భూమిపూజ

నందిపేట్: మండలకేంద్రంలో నాయకపోడు సంఘ భవన నిర్మాణానికి స్థానిక నాయకులు భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సంఘ భవనానికి రూ.ఐదు లక్షలు మంజూరు చేసినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

గొర్రెల యూనిట్ల పంపిణీ

నందిపేట్: మండలంలోని పలు గ్రామాల్లో పలువురు లబ్ధిదారులకు ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న గొర్రెలను మంగళవారం పశుసంవర్ధక శాఖ అధికారులు అందజేశారు. మండల వెటర్నరీ డాక్టర్ హనుమంత్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మహిళలకు ఆరోగ్య పరీక్షలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని పట్టణ ఆరోగ్యకేంద్రంలో మంగళవారం ఆరోగ్య మహిళ కార్యక్రమంలో భాగంగా మహిళలకు వైద్యులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. డాక్టర్‌లు మానస, స్రవంతి, సిబ్బంది సాయి, చంద్రశేఖర్, పాల్గొన్నారు.

యమహా షోరూం ప్రారంభం

బోధన్‌టౌన్: బోధన్‌లోని ఆచన్‌పల్లి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన యమహా షోరూంను కౌన్సిలర్ తూము శరత్‌రెడ్డి ప్రారంభించారు. కౌన్సిలర్‌లు మీర్ నజీర్ అలీ, సర్పంచ్‌లు శ్రీనివాస్‌రావ్, రవి, వీరన్నలు పాల్గొన్నారు.

పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి

నందిపేట్: ప్రజలు పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్సై రాహుల్ పేర్కొ న్నారు. మండలకేంద్రంలోని రైతు వేదికలో ఆ యన శాంతికమిటీ సమావేశం నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ.. శాంతిభద్రతల్లో పోలీసులకు ప్రజలు సహకరించాలన్నారు. వీడీసీ ప్రతినిధులు, వివిధ గణేష్ మండపాల సభ్యులు, ముస్లిం యువకులు ఉన్నారు.

బుస్సాపూర్‌లో స్వచ్ఛతా హీ సేవా ర్యాలీ

బాల్కొండ: మెండోరా మండలం బుస్సాపూర్ గ్రామంలో జీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు మంగళవారం స్వచ్ఛతా హీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నినాదాలు చేశారు. అనంతరం మానవహారం ఏర్పాటు చేశారు. ఎంపీడీవో శ్రీనివాస్, సర్పంచ్ సుజాత, ఉప సర్పంచ్ గంగారెడ్డి పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ

బాల్కొండ: ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో బాల్కొండ కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయ విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ఏడు పతకాలను సాధించారు. మంగళవారం పతకాలను సాధించిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థినులు మైథిలి నిష్కిక, లలిత, కీర్తన, వర్షిణి, నవ్య బంగారు, రజత, కాంస్య పతకాలు సాధించారని ప్రత్యేకాధికారిని భవాని తెలిపారు.

బోరు బావి తవ్వకం

బాల్కొండ: మెండోరా మండలం సోన్‌పేట్ గ్రామంలో గంగపుత్ర సంఘం భవన నిర్మాణం వద్ద మంగళవారం ఎంపీపీ నిధులతో నూతన బోరు బావిని తవ్వించారు. ఎంపీపీ సుకన్య, సర్పంచ్ ప్రకాశ్, కమాలకర్ పాల్గొన్నారు.

బాడీ ఫ్రీజర్ అందజేత

బోధన్: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే షకీల్ మంగళవారం రెంజల్ మండలంలోని తాడ్‌బిలోలి గ్రామస్తులకు లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ శాఖ సౌజన్యంతో బాడీ ఫ్రీజర్‌ను అందించారు. లయన్స్ కంటి ఆస్పత్రి వ్యవస్థాపకుడు బసవేశ్వర్‌రావు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.